



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 4 డిసెంబర్ 2025 7 పేజీలు

# ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

## - ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

## - అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలో కలెక్టర్

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాలలో అద్వితీయ విజయాలను సాధించాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ఉద్బోధించారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా రంగాల్లో దివ్యాంగులు ప్రదర్శిస్తున్న ప్రతిభా (మిగతా 2లో)





### గ్రామ పంచాయతీ ఎన్నికలలో

# పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు..

## - శాంతియుత వాతావరణంలో నిర్వహణకు తగు చర్యలు తీసుకోవాలి

## - పోలీస్ కమిషనర్ వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని ఆర్మూర్ డివిజన్ పరిధిలో 3వ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవింద్ పేట్ గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం మరియు ప్రాథమిక పాంశాలను పర్యవేక్షించడం జరిగింది. అక్కడ ఎన్నికల సందర్భంగా తీసుకుంటున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సదర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఆరోపణలకు, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధ నలను అమలు చేస్తు, పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల వాటి ప్రకారం పటిష్టమైన బందోబస్తులు నిర్వహించడం (మిగతా 2లో)




# నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మూడవ విడత నామినేషన్ ల స్వీకరణ సందర్భంగా తాడ్వాయి మండలం కన్కల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్ తాడ్వాయి మండలంలోని కన్కల్ గ్రామ పంచాయతీలో నిర్వహిం చిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం సందర్శించారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నిబందనలకనుగుణంగా చేపట్టాలని, సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయని అడిగి తెలుసుకొని, రెండవ విడత (మిగతా 2లో)

# అన్ని గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ కైవసం..!

## - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

2లో

**సూర్య కామారెడ్డి టౌన్**



# వరి కొనుగోలు వేగవంతం చేయాలి

## - జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కరడ్ పల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తాడ్వాయి మండలంలోని కరడ్పల్లి వరి కొనుగోలు కేంద్రం పి పి సి కారడపల్లిను సందర్శించారు. PACS ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కొనుగోలు కేంద్రంలో వరి కొనుగోలు ప్రక్రియ, రైతుల రాకపోకలు, గన్నీస్ అందుబాటు, రవాణా సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో నిర్వహణ పద్ధతులను పరిశీలిస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణం, పారదర్శకంగా కొనుగోళ్లు జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తూకం, గన్నీస్ సరఫరా, ట్రక్కుల రాకపోకలు, మిల్లులకు రవాణా వంటి అంశాల్లో పూర్తి సమన్వయం ఉండాలని సూచించారు. త్వరితగతిన కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ప్రజలు గ్రామం లో ఉన్న సమస్యలను జిల్లా పరిషత్ పాఠశాల సమీపం లో ఉన్న డంపింగ్ యార్డ్ ద్వారా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అలాగే పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్స్ సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే తహసిల్దార్, సంబంధిత అధికారులకు ఆదేశాలు చేస్తూ ఇక్కడే ఉండి సమస్యను (మిగతా 2లో)



# ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**(మొదటి పేజి తరువాయి)**

పాటవాలను గుర్తు చేస్తూ వారిని కొనియాడారు. విద్యా, రాజకీయ రంగాలతో పాటు క్రీడలు, ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాలు ఇలా ఏ రంగంలో చూసినా దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఎంతమాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని, దివ్యాంగులను వివాహం చేసుకున్న వారికి లక్ష రూపాయల ప్రోత్సాహకం అందిస్తోందని గుర్తు చేశారు. అలాగే, స్వయం ఉపాధి కోసం ముందుకు వచ్చే వారికి తక్షణ ఆర్థిక సాయం అందేలా చొరవ చూపుతోందని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాలను జిల్లాలో అన్ని వసతులతో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. భవిత కేంద్రాలతో పాటు నిజామాబాద్ నగరంలో దివ్యాంగుల కోసం ఉద్దేశించిన వసతి గృహాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రెడ్ క్రాస్, జిల్లా యంత్రాంగంల ఆధ్వర్యంలో అనాథ వృద్ధుల కోసం నిర్వహించబడుతున్న వృద్ధాశ్రమాన్ని కూడా అవసరం ఉన్న వారు వినియోగించుకునేలా చూడాలన్నారు. దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారం అందిస్తామని, సదరం సర్టిఫికెట్ల జారీలో ఇబ్బందులు ఉంటే తొలగిస్తామని, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన సమయాలలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తామని కలెక్టర్ తెలిపారు. సంక్షేమ పథకాలు, ఉద్యోగ నియామకాల్లో దివ్యాంగులకు సముచిత ప్రాధాన్యత దక్కేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. దివ్యాంగులకు ఉద్దేశించిన పథకాలు, వారి హక్కుల గురించి విరివిగా ప్రచారం చేసేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాగా, ప్రస్తుత పోటీ ప్రపంచంలో దివ్యాంగులు ముందుకు సాగుతూ, సమాజానికి సేవలందించేలా స్వచ్ఛంద సంస్థలు కూడా వారికి తమవంతు తోడ్పాటును అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు బహూకరించారు. అలాగే దివ్యాంగులకు సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలపించిన గేయాలు ఆహుతులను అలరింపజేశాయి. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నగరంలోని దివ్యాంగుల సంఘాలకు మెప్మా ఆధ్వర్యంలో రూ.12.5 లక్షల విలువ చేసే చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ రాష్ట్ర డైరెక్టర్ కృష్ణమూర్తి, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు హేమలత, మమత, సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## మొదటి రోజు నామినేషన్లు

**సూర్య, పెద్దకొడప్గల్**



మూడవ దశ స్థానిక ఎన్నికల్లో కొడప్గల్ మండలంలోని సర్పంచ్ ఎన్నికలో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మొదటి రోజు సర్పంచ్ కు 8 నామినేషన్లు వార్డులకు 12 నామినేషన్లు వచ్చినట్లు ఎంపీడీఓ అభినవ్ చందర్ తెలిపారు.

## జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, బుధవారం జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ను పర్యవేక్షించారు.. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహణకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని, పాత నేరస్తులను గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ను సిబ్బంది స్వయంగా పరిశీలించి కనీస వసతులు కల్పించేవిధంగా చూడాలని, పోలీస్ స్టేషన్ రికార్డులు, బ్యారక్లు, అండర్ ఇన్వేస్టిగేషన్ కేసులపై వివులంగా తనిఖీలు చేసి ప్రతీ కేసుకి ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏర్పాటు చేసి నాన్యమైన ధర్యాప్తు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రతీ ధరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ఫిర్యాదు దారునికి ఒక కాపీ ఇచ్చి సంతకము తీసుకోవాలని. అలానే రిజిస్టర్లో కూడా నమోదు చేయాలని పోలీస్ స్టేషన్ రిసిప్షనిస్టుకు సూచించారు. సైబర్ క్రైమ్ అవగాహణ పాఠశాలలు మరియు కళాశాలలలో సోషల్ మీడియా ద్వారా అవగాహణ నిర్వహించాలని విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ప్రజలతో మమేకమై గ్రామ సమస్యలు తీర్చేవిధంగా పనిచేయాలని, సరిహద్దు ప్రాంతాల్లో పరస్పర సమన్వయం బలపర్చుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నియత్రణకు ప్రధాన ప్రదేశాల్లో నిరంతరం నిర్వహించాలని, రోడ్ ప్రామాదాల నివారణకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని యువతలో ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ పై అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సిబ్బంది ఎప్పుడు హెడ్ క్వార్టర్స్ యందు అందుబాటులో ఉండేవిధంగా ఉండాలని, ప్రతీ 6 నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేసుకోవాలని, ద్విచక్రవాహణం నడిపే సమయంలో హెల్మేటు తప్పునిసరిగ్గా ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా జక్రాన్ పల్లి ఎస్.ఐ జి. మహేష్ని,బ్బంది పాల్గొన్నారు.



## స్ట్రాంగ్ రూమ్, మీడియా సెంటర్లను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

**సూర్య ఇందూర్**



గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెల్ ను జనరల్ అబ్జర్వర్ శ్యాంప్రసాద్ లాల్ బుధవారం సందర్శించారు. ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే చెల్లింపు వార్తలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్ ను సందర్శించి భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. కంట్రోల్ రూమ్ ను సందర్శించి ఎన్నికల అంశాలకు సంబంధించి ఫోన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటిపై చేపట్టిన చర్యల గురించి ఆరా తీశారు. మానిటరింగ్ సెల్ ను తనిఖీ చేసి, నిఘా బృందాల పని తీరును పర్వేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ జక్రాన్పల్లి మండలం అర్గుల్, ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి, నందిపేట మండలం వన్నెల్(కే), డొంకేశ్వర్ గ్రామ పంచాయతీలను సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. అబ్జర్వర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, డీఆర్డీఓ సాయాగౌడ్, ఎంసిఎంసి కమిటీ మెంబర్ సెక్రెటరీ ఎన్.పద్మశ్రీ, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలి

**- గుత్పలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బం దీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మాక్లూర్ మండలం గుత్ప గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి రోజు సర్పంచ్, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్ల వివరాలను వెంటవెంటనే రోజు వారీగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు..

**(మొదటి పేజి తరువాయి)**

జరుగుతుందని, పోలీస్ సిబ్బందికి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ఎస్.ఎస్.టి మరియు ఎఫ్.ఎస్.టి ల ప్రకారం అన్ని మండలాల యందు పర్యవేక్షించడం జరుతున్నాయని, సమస్యాత్మకమైనని, అతిసమస్యాత్మకమైనవని ఏర్పాటు చేసి వాటి ప్రకారం బందోబస్తు ఏర్పాట్లు మరియు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ఎలప్పుడు పోలీసు అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎ.సి.పి వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ గౌడ్ మరియు ఆర్.ఓ డి. సర్పయ్య ఎ.ఆర్.ఓ శ్రీనివాస్ గౌడ్, సెక్రెటరీ సుఖన్య. ప్రిన్సిపాల్ ఇందిరా, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి కొనుగోలు వేగవంతం చేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు.కలెక్టర్ వెంట సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, %ఎఎ% శ్రీకాంత్, %ఎజూశీ%, తహసిల్దార్, రైతులు, తదితరులు ఉన్నారు.

## అన్ని గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ కైవసం..!

**సూర్య కామారెడ్డి టౌన్.25**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార సరళి గురించి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కామారెడ్డి నియోజకవర్గంలో 80 శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గ్రామపంచాయతీ సర్పంచులుగా ఎన్నికవుతారని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ చేసిన అభివృద్ధి మా అభ్యర్థుల గెలుపుకు పునాది.మహిళలకు నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తునాం.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తునాం.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది. మహిళలకు పెట్రోల్ బంకులు కేటాయిస్తునాం..ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు గ్రామపంచాయతీ అభ్యర్థులు హాజరయ్యారు.

## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**(మొదటి పేజి తరువాయి)**

నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) , విత్ డ్రావెల్ జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మూడవ విడత నామినేషన్ లో చివరి రోజు ఎక్కువ వేసే అవకాశం ఉన్నందున అధికారులు ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించి రోజూ వారిగా నామినేషన్ లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని, చివరి రోజు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.కామారెడ్డి లో స్థానిక సంస్థల ఎన్నికల మొదటి దశ నామినేషన్ ప్రక్రియ నవంబర్ 27, 2025 న ప్రారంభమై 29 నవంబర్ 2025 న విజయవంతంగా ముగిసిందని మొదటి విడతలో మొత్తం 10 మండలాల్లో విస్తృతంగా నామినేషన్ దాఖలు అయ్యాయని,నామినేషన్ వివరాలు1520 వార్డులకు మొత్తం 3833 నామినేషన్లు దాఖలయ్యాయి.167 సర్పంచ్ స్థానాలకు 1224 మంది అభ్యర్థులు నామినేషన్ లు వేయడం జరిగిందనీ,ఎన్నికల ప్రకారం, పోలింగ్ , లెక్కింపు ప్రక్రియ డిసెంబర్ 11, 2025 న జరగనుందన్నారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ సయ్యద్ sajid ali ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలుశిక్ష

**సూర్య- బిక్కనూర్**





డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ ఒకరోజు జైలు శిక్ష తోపాటు వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు, ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మండల కేంద్ర శివారులో మంగళవారం పోలీసులు వాహనా తనిఖీలు చేస్తుంటే మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బండారి తిరుమలయ్య, నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని చీమన్ పల్లికి చెందిన మాలోతు అఖిల్ మద్యం సేవించి పట్టుబడగా, బుధవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా న్యాయమూర్తి చంద్రశేఖర్ ఒకరోజు జైలు శిక్షతోపాటు జరిమానా విధించినట్లు, మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకెళ్లడం ఖాయమని ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు.

# ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలి

## - గుత్పలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య మాక్లూర్**

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని,ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మాక్లూర్ మండలం గుత్ప గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.నామినేషన్ ఫారంలు,రిజిస్టర్లను పరిశీలించారు.మొదటి రోజు సర్పంచ్,వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ,స్క్రూటినీ,



అప్పీళ్ల పరిష్కారం,గుర్తుల కేటాయింపు,పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సర్పంచ్,వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్ల వివరాలను వెంటవెంటనే రోజు వారీగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు.అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని,సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

## బీ ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులకు మాజీ సర్పంచ్ ల ఫోరం

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి మద్దతు..!

**సూర్య ఎల్లారెడ్డి**



నాగిరెడ్డి పేట మండలంలో జరుగు తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు మాజీ జడ్పిటిసి ల ఫోరం ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి పేట జడ్పీటీసీ ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి మద్దతు తెలిపారు.బుధ వారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీలలో 3 గ్రామ పంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగిలిన 24 పంచాయతీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు .చేయలే దని సొసైటి, ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన సన్నం వడ్లకు బోనస్గా 6 వేల క్వింటాల ధాన్యం రూపాయల 30 లక్షలు విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు అకాల వర్షాల వల్ల మూడు వేల ఎకరాల్లో పంటలు నష్టపోయినా, రైతులకు పరిహారం అందలేదని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో యాభై శాతం రైతు లకు మాత్రమే మాఫీ జరిగి, మిగతా అర్హులైన రైతులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ను విశ్వసించి, అత్యధికంగా తమ అభ్యర్థులను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## దండిగుట్ట సర్పంచ్ గా ధనుంజయ్ ఏకగ్రీవం

**సూర్య రెంజల్**



మండలంలోని 17 గ్రామపంచాయతీ లో స్థానిక సర్పంచ్ ఎన్నికలకు పోటీలు ఉండగా, అందులో దండిగుట్ట గ్రామ సర్పంచ్ గా బురుగుపల్లి ధనుంజయ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. బుధవారం మండలంలోని ఐదు సెంటర్లలో ఎన్నికల నామినేషన్ల స్వీకరణలు చేపట్టగా, దండిగుట్ట గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవకం ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఈశ్వర్ తెలిపారు. దండి గుట్ట పంచాయతీకి సర్పంచ్ పదవికి ఇద్దరు నామినేషన్లు వేయగా, ఒకరు విత్ డ్రా కావడంతో గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవకం కావడంతో గ్రామస్తులు సంబరాలను ఘనంగా జరుపుకు న్నారు. ధనుంజయ్ మాట్లాడుతూ... సర్పంచ్ గా బాధ్యతలను చేపట్టిన తర్వాత గ్రామ అభివృద్ధి లక్ష్యంగా, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సంబరాలు గ్రామస్తులు, సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల దినోత్సవం

**సూర్య నసురుల్లాబాద్**



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ప్రత్యేకంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థుల కు వివిధ గేమ్స్ నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే వారి అభివృద్ధి కోసం శ్రమిస్తున్న స్పెషల్ టీచర్లు మరియు ప్రతిభా వంతులైన అధిగమించిన విద్యార్థులను గౌరవ పూర్వకంగా సన్మానించారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చందర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.హన్మండ్లు ఉపాధ్యాయులు గోపాల్, లక్ష్మణ్, కాంచన,పుష్పలత, అనూష, స్వప్న, రూప తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవ కార్యక్రమం.ఈరోజు కామారెడ్డి లోని విఆర్కే జూనియర్ కళాశా లలో ప్రపంచ దివ్యాంగుల దినోత్స వాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ డాక్టర్ విట్టల్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరిని గౌరవించాలి.వాళ్లకు తగిన చేయూతనివ్వాలని ,తగిన సౌకర్యాలను అందించాలనే ఆలోచనతో రోటరీ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంది. దివ్యాంగుల యొక్క అవసరాలను, వాళ్లకు కొన్ని సౌకర్యాలు కల్పించడానికి రోటరీ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు.ఎంతోమంది దివ్యాంగులు ఉన్నప్పటికీ వారిని మనలో ఒకరిగా భావించి ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన పైన ఉంటుందని తెలియజేశారు.అలాగే ఈరోజు న్యాయవాదుల దినోత్సవం పురస్కరించుకొని ఓకేట్స్ డే ని నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శ్యామ్ గోపాల్ గారు, సూర్య ప్రసాద్ గారిని సన్మానించారు. ప్రపంచ దివ్యాంగుల రోజును పురస్కరించుకొని పోచవ్వ, నవీన్ రెడ్డి,మల్లయ్య, హఫీజ్ బేగం తదితరులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శంకర్ , సెక్రెటరీ సబ్బాని కృష్ణ హరి విఆర్కే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం

**సూర్య కమ్మర్ పల్లి**



ప్రతి సంవత్సరం డిసెంబర్ మూడు తేదీన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని, భవిత కేంద్రం, ప్రాథమిక పాఠశాల కమ్మర్పల్లి యందు దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని మండల విద్యాధి కారి ఆంధ్రయ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండల విద్యాధికారి మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల చిన్నచూపు తగదని వారి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని,ప్రతి ఒక్కరు వారిని చుసిన వెంటనే సహకరించి మనలో సమానంగా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా వినికిడి లోపం ఉన్న దివ్యాంగులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేయడం మరియు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజా శ్రీనివాస్ ఎంపీడీవో మాట్లాడుతూ వీరికి సామాజిక ,విద్య, ఆర్థిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని కోరారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన గౌరవ తహసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ సరైన అవకాశాలు ఇస్తే ప్రతి వికలాంగుడు మహత్తర లక్ష్యాలను సాధిస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆది నాగలక్ష్మి, స్పెషల్ ఎద్యుకేటర్ మధుశేఖర్ పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారి 16వ వర్ధంతి ఘన నివాళులు

**సూర్య బాన్సువాడ రూరల్**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా బాన్సువాడలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు.ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం, గుర్తింపు కార్డులు, అలాగే ప్రతి ఉద్యమకారుడికి నెలకు 25,000 పెన్షన్ ఇవ్వాలని గతంలో ప్రకటిం చిన ప్రభుత్వం, రెండేళ్లు గడిచినా ఒక్క హామీ కూడా అమలు చేయ లేదని ఫోరం విచారం వ్యక్తం చేసింది.శ్రీకాంతాచారి ఆత్మ సాక్షిగా ఇప్పుడు అయినా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారు లను గుర్తించి, ప్రకటించిన అన్ని హామీలను అమలు చేయాలని బాన్సువాడ ఉద్యమకారులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బాన్సువాడ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు ఉడుత గంగాధర్ గుప్తా,మండల అధ్యక్షులు గంజివారి చందు, మీడియా ఇన్చార్జ్ దండు విజయ్ కుమార్, ఎదుబళ్ళి కృష్ణ, భాస్కర్ గౌడ్ తదితర ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక అధికారి

**సూర్య బాన్సువాడ రూరల్**



గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించే క్రమంలో బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక అధికారి సత్యనారాయణ రెడ్డి బాన్సువాడ మండలంలోని కోనాపూర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. ఎన్నికల నిర్వహణ, అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకాలపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు సేకరించారు. కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు, అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ దాఖలు చేసేలా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

## సకాలములో గుండె ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అందజేత

### - రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**



గుండె ఆపరేషన్ నిమిత్తమై హైదరాబాదు లోని ప్రైవేటు వైద్యశాలలో షేక్ మజార్ఉద్దీన్ (70) వృద్ధునికి అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో రక్తదాత చంద్రశేఖర్ రెడ్డి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది సకాలంలో రక్తం అందక తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,వారి ప్రాణాలను కాపాడడానికి రక్తదాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు,సకాలంలో రక్తం అందనట్లయితే ఎంతో విలువైన ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని అన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాత చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## దివ్యాంగుల దినోత్సవం

**సూర్య వేల్పూర్**



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వేల్పూర్ మండల కేంద్రం లోని భవిత సెంటర్లో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహిం చారు.సందర్భంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ రేణుక మాట్లాడుతూ భవిత సెంటర్ ద్వారా అందజేస్తున్న సేవలను వివరించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల హక్కులు వారికి అందాల్సిన సదుపాయాలు తల్లిదండ్రుల పాత్ర గురించి అవగాహన కల్పించారు. ఇందులో ఐఆర్పి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో రాజ్యాంగేతర శక్తిగా వినయ్ రెడ్డి..
# కొమ్ము కాసే అధికారుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తాం..

**- చెట్ల నరికివేతపై కలెక్టర్ స్పందించాలి -ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి**

ఆర్మూర్ నియోజకవర్గంలో వినయ్ కుమార్ రెడ్డి రాజ్యాంగేతర శక్తిగా మారి అవినీతికి పాల్పడుతున్నాడని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆరోపించారు. నమస్తే ఆర్మూర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా గత పాలకవర్గ ఆధ్వర్యంలో డివైడర్ల పై ఏర్పాటు చేసిన చెట్లను నరికివేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ విషయంలో బాధ్యులపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెట్ల నరికివేతను సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కేవలం కమిషన్ల వసూళ్ల కోసం అడ్వర్టైజ్మెంట్ బోర్డులు ఏర్పాటు చేయడానికి



చెట్లు తొలగించారని విమర్శించారు. మూడు కిలోమీటర్ల పొడవున సుమారు 400 చెట్లను నేల కూల్చి తప్పిదం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా వినయ్ రెడ్డి ఒత్తిడి మేరకు మున్సిపల్ అధికారుల నిర్వాకం వల్లనే జరిగిందన్నారు. ఎలాంటి అధికారం లేని వినయ్ రెడ్డి ప్రభుత్వ విధుల్లో ఎలా జోక్యం చేసుకుంటారని, ప్రభుత్వ శాఖల కార్యకలాపాలను ఎలా పర్యవేక్షిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే పలువురు అధికారులు ఏసిబి వలలో పడి జైలు పాలయ్యారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా అన్యాయాలకు కొమ్ముకాసే అధికారుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక బిజెపి ఎమ్మెల్యే కు ఇచ్చిన రెండేళ్ల గడువు పూర్తయిందన్నారు. ఇక వచ్చే మూడేళ్లు తాను నియోజకవర్గంలోనే ఉండి ప్రజల పక్షాన నిలబడతానని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిజెపి నేతల అరాచకాలను, అవినీతి బాగోతాలను అడ్డుకోవడానికే తన ఇంటిని జనతా గ్యారేజ్ గా మార్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, సీనియర్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, పోల సుధాకర్, సుంకరి రవి, రంజిత్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులలో ఆత్మ స్థైరాన్ని పెంపొందించాలి

**సూర్య రెంజల్**



దివ్యాంగులలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించాలి మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ లో గల భవిత పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించేందుకు క్రీడా పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. శరీర లోపాన్ని చూసి జాలి పడటం కాకుండా, వారి ఆత్మవిశ్వాసాన్ని చూసి స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో భవిత పాఠశాల ఉపాధ్యాయులు ముత్యమ్మ, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ప్రత్యేక ఎడ్యుకేషన్ అధికారులు శ్రీనివాస్, విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు రవి, తాహెర్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండో విడిత నామినేషన్ల పక్రియ

**సూర్య మోపాల్**

పంచాయతీ ఎన్నికల రెండో విడిత నామినేషన్లపక్రియ మంగళవారం ముగిసింది చివరి రోజు కావడంతో ఆశావాసులు నామినేషన్లు దాఖలు చేయడానికి ముక్కుమ్మడిగా తరలివచ్చారు. కులాస్ పూర్ లో ఒక్కో అభ్యర్థికి లోనికి పంపడంతో మిగితా వారు వరుసలో నిలబడ్డారు. ముదక్ పల్లిలో నామినేషన్ల కేంద్రంలో గుంపులు గుంపులుగా నిల బడగా అధికారులు, పోలీసులు వారిని బయటకు పంపి వరుసలో రావాలని సూచించారు. మోపాల్ మండలంలోని మోపాల్, కులాస్ పూర్, నర్సింగ్ పల్లి, ముదక్ పల్లి గ్రామాల్లోని నామినేషన్ కేంద్రాలను ఆర్డిఓ రాజేంద్రకుమార్ సందర్శించారు. కార్యక్రమం లో ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీఓ కిరణ్ కుమార్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు గ్రామపంచాయతీ లోని నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఎన్నికల అధిలారులకు పలు సూచనలను చేశారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి ప్రతిపాదకుడు వచ్చిన నామినేషన్ పత్రాలను స్వీకరించాలని ఎటువంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సిబ్బందికి తెలియజేశారు. మొదటి రోజు కావున తక్కువ నామినేషన్లు రావడం జరుగుతుందని రాబోవు రెండు రోజులలో భారీ నామినేషన్లు వస్తాయని ఆమె తెలిపారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి గంగారాం ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎన్నికలకు అనుగుణంగా ఏర్పాట్లను పూర్తి చేయాలి

**- బోధన్ సబ్ కలెక్టర్**

**సూర్య రెంజల్**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టాలని బోధన్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. బుధవారం రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నిక ల సంబంధిత వివరాల సేకరణను ఆయన పరిశీలించారు. మండల ంలో 17 గ్రామ పంచాయతీలలో జరగనున్న ఎన్నికలకు కావలసిన ఏర్పాట్ల ను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఎన్నికల అధికారి, ఎంపీడీవో కమలా కర్ కు సబ్ కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఆర్మీలో ఉన్నటువంటి ఉద్యోగులకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ పత్రాలను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెన్స్ పత్రాలను గ్రామపంచాయతీ వారిగా పూర్తిస్థాయిలో చేపట్టాలని అన్నారు. ఆయన వెంట ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల దాఖలు

**సూర్య కమ్మర్ పల్లి**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కమ్మర్ పల్లి మండలంలో మూడో విడత సర్పంచ్ ఎన్నికల కోసం బుధవారం నామినేషన్ల పర్వం ప్రారంభమైంది.మండలంలో 14 గ్రామపంచాయతీలకు గాను మొదటిరోజు సర్పంచ్ పదవులకు10 నామినేషన్లు,13 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో రాజ శ్రీనివాస్ తెలిపారు.కోనాపూర్ గ్రామపంచాయతీ నుండి ఇద్దరు సర్పంచ్, నలుగురు వార్డ్ మెంబర్ల అభ్యర్థులు, కేసీ తాండ గ్రామం నుండి ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు, ఇనాయత్ నగర్ గ్రామం నుండి ఇద్దరు సర్పంచి, ముగ్గురు వార్డ్ సభ్యులు అభ్యర్థులు,అమీర్ నగర్ గ్రామం నుండి ఒకరు సర్పంచ్, ఒకరు వార్డు సభ్యులు అభ్యర్థులు, చౌట్ పల్లి గ్రామం నుండి ఇద్దరు సర్పంచ్, ఒకరు వార్డు సభ్యులు అభ్యర్థులు, హసకొత్తూరు గ్రామం నుండి ఒకరు వార్డు సభ్యులు అభ్యర్థిగా కమ్మర్ పల్లి గ్రామం నుండి ముగ్గురు వార్డ్ మెంబర్స్ అభ్యర్థులు, నాగాపూర్ గ్రామం నుండి ఒకరు సర్పంచి అభ్యర్థిగా నామినేషన్లు వేసినట్లు తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో కొనుగోలుకు ఈనెల 15న చివరి తేదీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని 20 కేంద్రాలలో మొక్కజొన్న కొనుగోలు జరుగుతున్నట్లు మార్కెట్ మేనేజర్ తెలిపారు నేటి వరకు జిల్లాలో 80 వేల క్వింటాళ్ల మొక్కజొన్నను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ప్రభుత్వ ఆదేశానుసారం మొక్కజొన్న కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ చివరి తేదీ ఈ నెల 15 తేదీన ఆఖరి తేదీగా నిర్ణయించడం జరిగిందని కావున రైతు సోదరులు దీనిని గమనించి త్వరితగతిన మొక్కజొన్నను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. రైతు సోదరులు తమ మొక్కజొన్నలను ఈనెల 10వ తేదీ వరకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాల్సిందిగా తెలియజేస్తున్నాము రైతు సోదరులు కేంద్ర నిర్వాహకులకు సహకరించి మొక్కజొన్నను మద్దతు ధర పొంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుపుకోవాలి

**సూర్య- బిక్కనూర్**




స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా జరుపుకోవాలని, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి వివరించారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు మండలంలోని లక్ష్మీదేవినిపల్లి గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను ఎవరైనా బెదిరింపులకు పాల్పడి నామినేషన్లను ఉపసంహరణ చేయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించే విధంగా పోలీసులకు, అధికారులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## దివ్యాంగ ఉపాధ్యాయ సమస్యలపై
## ఎమ్మెల్సీ ని కలిసిన రాష్ట్ర అధ్యక్షులు

**-దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి వినతి**

**-దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగం శ్రీశైలం**

**సూర్య కామారెడ్డి టౌన్**



రాష్ట్రంలోని దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగం శ్రీశైలం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి హైదరాబాదులోని ఎమ్మెల్సీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ దివ్యంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు అనేక సమస్యలు ఉన్నాయని వాటన్నిటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని వారు కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రతినిధులు రాష్ట్ర ప్రతినిధులు రాజ్ కుమార్ సాయిలు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## యాసంగిలో వరి నారుమల్లు యాజమాన్య పద్ధతులు

**సూర్య వేల్పూర్**

యాసంగిలో చలికాలం కావడంతో వరి నారుమల్లలో యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ అధికారులు కొన్ని సూచనలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా నారుమల్లు వేయడానికి అనువైన సమయం నవంబర్ 10 నుంచి డిసెంబర్ 15 వరకు వేసుకోవాలని డిసెంబర్ తర్వాత విత్తుకుంటే చలి పెరిగి నారు ఎదగక ఎర్రబడి కొన్ని సార్లు చనిపోతుందని అన్నారు.నారు పెరిగే సమయంలో పశువుల ఎరువులు గాని గొర్రెల ఎరువుని గాని పొడి చేసి లేదా వర్మీ కంపోస్టును నారుమడి లో పల్చగా ఒక పొరలాగా చల్లుకోవాలని దీనివలన చలి తట్టుకోవడమే కాకుండా సూక్ష్మ పోషకాలు అయిన జింకు ఐరన్ బాగా లభ్యమవుతాయి అన్నారు. అలాగే రాత్రి వేళల్లో నీరు నిండుగా ఉంచి తెల్లవారుజామున తీసివేసి కొత్త నీరు పెట్టాలన్నారు. చుట్టూ ఒక అడుగు ఎత్తులో వెదురు కర్రలు లేదా ఇనుప ఊచలు అమర్చి వాటి మీద రెండు మూడు ప్లాస్టిక్ షీట్లు లేదా రైతుల సూర్పిడి మార్పిడికి వాడే పట్టాలు సాయంత్రం వేళ కప్పి మరల ఉదయం పూట తీసివేయాలి అని తెలిపారు. రైతులు ఇవి పాటించినట్లయితే మంచి నారు పొందవచ్చు అన్నారు.

# దివ్యాంగుల సామాజిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలి

## - జిల్లా కలెక్టర్‌ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము ను పురష్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరం లో మహిళా, పిల్లలు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో బుధవారం రోజునఏర్పాటు బుధవారం రోజునచేసిన కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా సివిల్ జడ్జ్ నాగరాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుభాకంక్షలు తెలుపుతూ జిల్లాలో దివ్యాంగుల కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ప్రతీ సంవత్సరం డిసెంబర్ 3న ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు .దివ్యాంగుల హక్కులు, గౌరవం, సమానత్వం సామాజిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలైన నెలసరి పింఛన్లు, సహాయక పరికరాలు, కృత్రిమ అవయవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, స్వయం ఉపాధి రుణాలు, ప్రత్యేక విద్యా సదుపాయాలు వంటి కార్యక్రమాలు ద్వారా లబ్ధిపొందుతున్నారన్నారు. దివ్యాంగులు ప్రతిభ, కష్టపడి పనిచేయగల శక్తి, సంకల్పబలం ద్వారా సమాజంలో అనేక రంగాలలో రాణిస్తున్నారని ఆయన అభినందించారు.జిల్లాలో ఈ సంవత్సరంలో వికలాంగులకు 68 స్కూటీ లు, లాప్ టాప్స్-8 స్మార్ట్ ఫోన్స్-3 బ్యాటరి ట్రై సైకల్-12 మిని ట్రేడింగ్ ఆటో-2 హైబ్రిడ్ వీల్ చైర్-2 మొదలగు వాటి ప్రతిపాదనకు డైరెక్టర్ పంపడం జరిగిందని వికలాంగులకు ఆర్థిక పునరావాసం కొరకు 28 మందికి లోన్స్ మంజూరు చేయడం జరిగింది.అదే విధంగా వికలాంగులను పెళ్లి చేసుకున్న వారికి అవార్డు కింద 15 మందికి 15 లక్షలు మంజురు, ప్రజావాణికి వచ్చే వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇస్తునట్లు వారికి ప్రత్యేక క్యూ లేకుండా డైరెక్ట్ గా పిర్యాదులు తీసుకుంటారని తెలియజేసారు. అదే విధంగా UDID కార్డుల పంపిణి లో కామారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉందని గుర్తుచేసారు.అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం లో భాగంగా వికలాంగులకు ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ చేతులమీదుగా బహుమతులను ప్రాధానం చేసారు.అదే విధంగా డ్వాక్రా గ్రూపు ద్వారా ఆర్థిక సహాయం పొంది లోన్ ను త్వరితగతిన పూర్తిచేసిన గ్రూప్ సభ్యులకు సన్మానించారు దివ్యాంగులు ఆత్మగౌరవంతో, స్వయం ఆధారితంగా జీవించే సమాజ నిర్మాణమే మన లక్ష్యమన్నారు. అందరి సహకారంతో దివ్యాంగుల అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి ప్రమీల జిల్లా గ్రామీణభివృది ఆధికారి సురేందర్ , అధికారులు వికలాంగుల సంఘాల నాయకులూ సయిాలు,పోచవ్వ హరిసింగ్,బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కృత్రిమ కాలు పంపిణీ

## - ప్రతి సంవత్సరం రెండు లక్షల రూపాయలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ & రోటరీ క్లబ్ ఆఫ్ జగిత్యాల సెంట్రల్ సంయుక్త ఆధ్వర్యంలో, నిజామాబాద్ రోటరీ సర్వీసెస్ ట్రస్ట్ వారి సహకారంతో, ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఉచిత కృత్రిమ కాలు (జైపూర్ ఫుట్) పంపిణీ శిబిరం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ , దివ్యాంగులకు కృత్రిమ కాలును అందజేసి ఆశీర్వచనాలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ–: రోటరీ క్లబ్ వారు చేస్తున్న సేవ దివ్యాంగుల జీవితల్లో వెలుగులను తీసుకొని వస్తుంది.. రోటరీ క్లబ్ ట్రస్ట్ వారు 2009 నుండి సేవ కార్యక్రమలు చేయడం అభినందనీయం.. దివ్యాంగులకు కృత్రిమ కాలును అమర్చి వారికి నూతన ఉత్తేజాన్ని కల్పిస్తున్న ఈ రోటరీ క్లబ్ ట్రస్ట్ వారి సేవ అభినందనీయమని కొనియాడారు.. దివ్యాంగుల పునరావాసం, సాధికారత కోసం రోటరీ చేస్తున్న సేవలను కొనియాడారు. సమాజంలో దివ్యాంగుల పట్ల సహానుభూతితో అందరూ ముందుకొస్తే వారి జీవితాల్లో వెలుగు వస్తుంది అని తెలిపారు.
ఈ సందర్భంగా, నిజామాబాద్ రోటరీ సర్వీసెస్ ట్రస్ట్‌కు ప్రతి సంవత్సరం ఎమ్మెల్యే ట్రస్ట్ ద్వారా రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయల) ఆర్థిక సాయం అందిస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రకటించారు... అదేవిధంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా ఎటువంటి సహాయ సహకారాలైన అందిస్తానని తెలియజేశారు..ఈ నిర్ణయం సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు తోడ్పడుతుందని తెలిపారు..
ఈ కార్యక్రమంలో NRCT చైర్మన్ ఆకుల.అశోక్ ,రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్యామ్ అగర్వాల్ , కార్యదర్శి గోవింద్ జవహర్ , కోశాధికారి జుగల్ రాజు , బీజేపీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సౌత్ క్యాంపస్ లో చెస్ క్లబ్ ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఉన్న సౌత్ క్యాంపస్ లో బుధవారం ప్రవాస భారతీయుల చెస్ నెట్వర్క్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు సుధీర్ కోదేటి,చెస్ క్లబ్ చైర్మన్ సంజయ్ గజాల సహకారంతో చెస్ క్లబ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా 10 చెస్ బోర్డులను,చెస్ ఆడేందుకు కరదీపికలను విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా చెస్ నెట్వర్క్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చెస్ అనేది భారతీయులు ప్రపంచానికి అందించిన గొప్ప కానుక అనీ దీనిని నేటితరం విద్యార్థులకు అందించాలన్నదే తమ ఉద్దేశమని,విద్యార్థులు మొబైల్ ఫోన్లకి, సోషల్ మీడియాకు అంకితమవుతున్నారని, అందుకోసం మేధో శక్తి పెరగడానికి,జీవితంలోని ఎత్తుపల్లాలను అంచనా వేయడానికి చెస్ ఎంతోగా ను ఉపయోగపడుతుందన్నారు.విద్యార్థుల శిక్షణ కోసం కాకతీయ సాండ్ బాక్స్ సహకారంతో విద్యార్థులను మరింత శిక్షణను అందిస్తామన్నారు. రానున్న రోజులలో చెస్ బోర్డుల పంపిణీ అన్ని ప్రభుత్వ పాఠశాలకు అంది స్తామన్నారు.ఈ కార్యక్రమంలో దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, స్పోర్ట్స్ ఇంచార్జ్ డాక్టర్ అంజయ్య సౌత్ క్యాంపస్ చెస్ క్లబ్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ నారాయణ గుప్తా, ఫిజిక్స్ హెచ్వోడి డాక్టర్ మోహన్ బాబు,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హరిత, హాస్టల్ వార్డెన్ డాక్టర్ సునీత,ఏపీఆర్ఓ డాక్టర్ సరిత,శ్రీకాంత్,నిరంజన్, ఇంద్రకరణ్ రెడ్డి,పోతన్న, తదితరులు పాల్గొన్నారు

# పనిచేయని బుజ్జగింపులు

## - బిక్కనూర్ సర్పంచ్ బరిలో 9 మంది అభ్యర్థులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలో గత వారం రోజులుగా ఉత్కంఠను రేపుతున్న బిక్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి 9 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ మద్దతుతో మాజీ ఎంపీపీ రేఖ సుదర్శన్, మాజీ సర్పంచ్ లు తునికి వేణు సతీమణి ప్రత్యూష, బండి రాములు సతీమణి బండి చంద్రకళ, పెద్దబచ్చుగారి నరసింహారెడ్డి సతీమణి సరిత, ఎన్నారై పెద్దబచ్చాగారి మైత్రేయి, సీనియర్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ సలాం సతీమణి షబానా బేగం, సొసైటీ డైరెక్టర్ అందె జయమ్మ, బోంధుగుల ప్రవళిక, దుడుపుల నాగమణి పోటీ పడుతున్నాడు. కాగా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్దబచ్చుగారి నరసింహారెడ్డి సతీమణి సరితను పోటీ నుండి తప్పించేందుకు గత మూడు రోజులుగా కాంగ్రెస్ సంఘ నాయకులు చేసిన ప్రయత్నాలు పాలించలేదు. అలాగే ముస్లిం మైనారిటీ మహిళ షబానా బేగంను పోటీ నుండి తప్పుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చిన తప్పుకోకపోవడం ఎన్నారై, విద్యావంతురాలు మైత్రేయి సర్పంచ్ బరిలో నిలవడంతో పోటీ రసవత్తరంగా మారింది. కాగా వార్డు సభ్యుల్లో మాత్రం ఇప్పటికే మూడు వార్డులు ఏకగ్రీవం కాగా, మరో 13 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఒక వార్డులో ఇద్దరూ అభ్యర్థులు, మరో రెండు వార్డుల్లో ముగ్గురు అభ్యర్థుల చొప్పున పోటీపడుతుండగా, సర్పంచ్ స్థానానికి మాత్రం 9 మంది పోటీ పడుతుండడం కొసమెరుపు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని ఆటల పోటీలు నిర్వహణ

**సూర్య బీర్కూర్**



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బీర్కూరు ప్రాథమిక పాఠశాలల్లో దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ఆత్మస్థైర్యం ఉంటే అవిటితనం కనబడదని, దివ్యాంగులు తలుచుకుంటే జీవితంలో ఏదైనా సాధించగలరని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆయన తెలిపారు. అనంతరం పోటీలలో గెలిచిన వికలాంగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకన్న, ప్రధానోపాధ్యాయులు పని శ్రీ, పి ఆర్ టి యు అధ్యక్షులు దుర్గాప్రసాద్, కార్యదర్శి నాగరాజు, నాగలక్ష్మి, బాలమణి లయన్స్ క్లబ్ సభ్యులు విట్టల్, రషీద్, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫతేపూర్ సర్పంచ్‌గా నూర్ అహ్మద్ ఏకగ్రీవ ఎంపిక

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా సాలురా మండలం ఫతేపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి ఈసారి ఎన్నికల రహితంగా ఖరారైంది. సర్పంచ్ పదవికి మొత్తం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా, వారిలో గౌస్, సద్దాం తమ నామినేషన్‌లను స్వచ్ఛందంగా వెనక్కి తీసుకున్నారు. దీంతో పోటీలో ఏకైక అభ్యర్థిగా మిగిలిన నూర్ అహ్మద్ సర్పంచ్ పదవికి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గ్రామ అభివృద్ధిలో తాను కీలకంగా పనిచేస్తానని నూర్ అహ్మద్ ఈ సందర్భంగా తెలిపారు.

# సాలూర క్యాంప్ సర్పంచ్ పదవి ఏకగ్రీవం

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా సాలూర మండలంలోని సాలూర క్యాంప్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా దక్కింది. ఈ పదవికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా, వారిలో శ్రీధర్ రెడ్డి, కర్నాటి రామకృష్ణలు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఎన్నికలు లేకుండానే డి. భాస్కర్ రెడ్డి సాలూర క్యాంప్ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు

# ఓటు హక్కు కలిగిన వారు వినియోగించుకోవాలి

**సూర్య- బిక్కనూర్**




ఓటు హక్కు కలిగిన వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, సాంస్కృతిక సారథి జిల్లా బృంద సభ్యులు గ్రామస్తులకు వివరించారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిణి ఆద్వర్యంలో కలబంద సభ్యులు పాట రూపంలో వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాలలో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్లలో వేయాలని, చెత్తను ఆరుబయట వేయరాదని,ప్లాస్టిక్ నివారణ, పరిసరాల పరిశుభ్రత,గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై అవగాహన,రోడ్డు భద్రత నియమాలు తదితర అంశాలపై కళాకారులు అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో కళాకారులు రమేష్ రావు, మహేందర్, పోశెట్టి, రాము, నాగరాజు,కాశీరామ్,లక్ష్మినారాయణ,సవిత,శిల్ప,దివ్య,లత,నరేష్,తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు

# 1.85 కోట్లు అప్పు చేసి కుటుంబంతో సహా వ్యాపారి పరార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని ఓ వ్యాపారి కుటుంబంతో సహా కనిపించకుండా కామారెడ్డి జిల్లా విడిచి పెట్టి వెళ్ళిపోయాడు.రూపాయలు 1.85 కోట్లు అప్పుచేసి ఆయన ఇంటికి కూడా లేఖ అతికించి మరి మళ్ళీ పోవడం తీవ్ర చర్చనీయాంశానికి దారితీసింది. కామారెడ్డి పట్టణంలోని సదరువ్యాపారి కుటుంబంతో సహా రూపాయలు 1. 85 కోట్ల అప్పుచేసి ఆయనకు ఇచ్చినవారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు .కామారెడ్డి పట్టణానికి చెందిన వ్యాపారి రామ్ మంది రోడ్డు లో గల ఓ ప్రవైట్ సూపర్ మార్కెట్ నిర్వహిస్తుంటాడు రూపాయలు కోటి85 లక్షలు అప్పులు అయ్యాయి. తనకు అందులో తనకు ఉన్న సూపర్ మార్కెట్కు వివిధ ఏజెన్సీల ద్వారా సామాగ్రి తీసుకువచ్చిన సామాగ్రికి అప్పుడుఅప్పు తోపాటు బ్యాంకు లోన్ తోపాటు మరొక



వ్యాపారి వద్ద అప్పు ఉన్నట్లు ఆయన లేక పేర్కొన్నారు. సదరు గణేష్ సూపర్ మార్కెట్ యజమానికి అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి ఎక్కువ కావడంతో సదరు గణేష్ సూపర్ మార్కెట్ యజమాని పారిపోయాడు. తనకు అప్పులు ఇచ్చిన వ్యాపారి నుంచి ప్రాణహాని ఉందని వెళ్లడం పట్టణంలో తీవ్ర చర్చనీయాం శంగా మారింది. దీనికి తోడు పట్టణంలోని వ్యాపారాలలోపలు వ్యాపారాలలో సదర్ సూపర్ మార్కెట్ వ్యక్తి పెట్టు బడులు పెట్టినట్లు సమాచారం. సదర్ వ్యాపారికి చిన్న మొత్తంలో మరియు పెద్ద మొత్తంలో అతని వద్ద పెట్టుబడులు పెట్టినవారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం. విషయం తెలుసు కున్న పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులు పారిపోయిన విషయం తెలుసుకున్న విషయం పట్టణంలోదావనం లా ఒక్కసారి గుప్పుమన దంతో వ్యాపారస్తులు ఒకసారి ఉలిక్కిపడ్డారు. దీంతో పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులు పోలీస్ స్టేషన్కు పరుగులు తీశారు. ఈ విషయమై పోలీసులు అతని గురించి ఆరా తీస్తున్నారు. దివాలా తీసే వ్యాపారస్తులు ఇంకా ఎంతమంది ఉన్నారు అని పలువురు చిన్న మధ్య తరహా వ్యాపార పెట్టుబడిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## హిందూ దేవతలపై ముఖ్యమంత్రి చేసిన వాక్యాలు పై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన బిజెపి నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**

మంగళవారం హిందు దేవి దేవతలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం మధ్యాహ్నం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద బిజెపి, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు అనంతరం, బిజెపి మండల పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి రాజేష్, పెద్ద ఎడ్ల నర్సింలు, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మర్రి బాలకిషన్, కుశల కంటి సతీష్ లు ఈ సందర్భంగా మాట్లాడారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి హిందూ దేవతలను ఉద్దేశించి హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా 3 కోట్ల హిందువుల దేవీ దేవతల గురించి బహిరంగంగా



కించపరిచి విధంగా మాట్లాడడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు ఆయన కూడా ఒక హిందువు అని మరిచి పోతున్నారు ఈలాంటి మాటలను మళ్లీ మాట్లాడితే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు కుల రాజకీయాలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని జాగ్రత్తగా మాట్లాడాలి అని అన్నారు ఇప్పటికైనా ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకొని హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలనీ ఎల్లారెడ్డి శాఖ తరుపున డిమాండ్ చేశారు.లేనిచో రాబోవు రోజుల్లో ప్రజలు మీకు మీ పార్టీకి గుణపాఠం చెప్పే రోజులు దగ్గర లో ఉన్నాయి అని అన్నారు..ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, నాయకులు బాలకిషన్ .పట్టణ అధ్యక్షులు రాజేష్.మండల అధ్యక్షులు నర్సింలు.మాజీ పట్టణ అధ్యక్షులు కుశలకంటిసతీష్.ఉపాధ్యక్షులు, వంగపల్లి కాశీనాథ్.సత్యం.సీనియర్ జిల్లా నాయకులు కొవ్వూరి బాలరాజు. కురుమ మల్లయ్య.యువ నాయకులు శివ.పులిరమేష్, హరీనాథ్.దళిత మోర్చ నాయకులు పండరి.ఐటీ సెల్ గజనాన్. తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు

## దత్త జయంతి ఉత్సవాలు

**సూర్య నిజాంసాగర్**

నేడు మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో దత్త జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు సుదర్శన్ రెడ్డి తెలిపారు. దత్త జయంతి సందర్భంగా దత్తాత్రి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని నిర్వాహకులు తెలిపారు. దత్త జయంతి సందర్భంగా ప్రతి ఏడాది వడ్డేపల్లి గ్రామ దత్తాత్రేయ ఆలయానికి మండలం నుండే కాకుండా జిల్లా నలు మూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రం లో దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్స వం పురస్కరిం చుకొని వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రిజిస్ట్రేషన్ అనంతరం విద్యార్థులకు మ్యూజికల్ చైర్, డ్రాయింగ్,




క్యారమ్స్, మెమొరీ గేమ్, రన్నింగ్ రేస్ వంటి పోటీలను నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు.ఈ సందర్భ ంగా జిల్లా సహిత విద్య సమన్వయకర్తలు నాగవేందర్ చైతన్య.. మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు భవిత పాఠశాల సేవలను క్రమం తప్పకుండా పొంది తే తమ వైకల్యాన్ని తగ్గించుకొని సాధారణ విద్యార్థుల తో సమానంగా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని సూచించారు. మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేసి, తరువాత అవగాహన వీడియోలను ప్రదర్శిం చారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పూర్ణచందర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, భైరవనాథ్, మహేశ్వరీ, సురేందర్, ప్రవీణ్, గౌతమి. పాల్గొన్నారు....

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయాలి

**- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు**

**సూర్య నిజాంసాగర్**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసకట్టుగా పని చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. కార్యకర్తలందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. బుధవారం నిజాంసాగర్ మండలంలో ఆయన పర్యటించారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలు కప్పి సన్మానించారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ఎన్నికలతో పాటు,ఏ ఎన్నికలు వచ్చినా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసినప్పుడే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధిస్తారు అన్నారు. గ్రామాల్లో వర్గ విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు అవకాశం దక్కని అభ్యర్థులు నిరాశ చెందవద్దని వారికి తప్పకుండా న్యాయం చేస్తామన్నారు.నర్సింగరావు పల్లి చౌరస్తా వద్ద ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ లకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామా గౌడ్,అజ్జం దుర్గయ్య, లక్ష్మణ్ రజాక్, శ్రీనివాస్, కృష్ణ, ఆగమయ్య లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



### 16 పంచాయతీల్లో 54 మంది సర్పంచులు

## బరిలో ఒక పంచాయతీ ఏకగ్రీవం

**సూర్య రెంజల్**

మండలంలోని 17 గ్రామపంచాయతీలో ఒక గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నికల కావడంతో, 16 పంచాయతీలలో 54 మంది సర్పంచులు బరిలో నిలిచినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. మొదటి విడత పోలింగ్ ల భాగంగా బుధవారం వరకునామినేషన్ల ప్రక్రియ ముగిసి, విత్ డ్రా వరకు మొత్తంలో 54 మంది సర్పంచులు బరిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెంజల్ 4, దుపల్లి 3, కళ్యాపూర్ 3, కిషన్ తండా 4, కునేపల్లి 3, కందకర్తి 3, పేపర్ మిల్ 06, నీలా 3, అంబేద్కర్ నగర్ 3, బోర్గం 6, బాగేపల్లి 02, వీరన్న గుట్ట 3, సాతాపూర్ 3, వీరన్న గుట్ట తండా 3, తాడి బిలోలి 3, మొగులాలి తాండ 2 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవికి బరిలో ఉన్నట్లు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన మొదటి రోజు నామినేషన్స్

**సూర్య,బీర్కూర్**

మూడవ దశ ఎన్నికలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. బీర్కూరు మండలంలోని 13 గ్రామ పంచా




యతీల పరిధిలో 14 సర్పంచుల నామినేషన్స్, 23 వార్డ్ మెంబర్ నామినేషన్ను దాఖలైనట్టు మండల పరిషత్ అధికారిని శ్రీనిధి తెలిపారు. ఇంకా రెండు రోజులు మిగిలి ఉన్నందున భారీ ఎత్తున నామినేషన్స్ రావడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## బుడిమి సర్పంచ్ అభ్యర్థిగా కమురుద్దీన్ నామినేషన్

**సూర్య బాన్సువాడ రూరల్.**



బాన్సువాడ మండలం బుడిమి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి కమురుద్దీన్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. బాన్సువాడ ఎంపీడీవో కార్యాల యంలో సర్పంచ్,వార్డ్ సభ్యుల నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా కమురుద్దీన్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గారి ఆశీస్సులు, పోచారం భాస్కర్ రెడ్డి గారి సహకారం, రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు గారి ఆశీస్సులు నాకు ఉన్నాయన్న నమ్మకంతో ముందుకు వస్తున్నాను" అని తెలిపారు. నామినేషన్ కార్యక్ర మానికి కమురుద్దీన్ సన్నిహితులు,స్థానిక అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు ప్రకటించారు.

## అభివృద్ధి వేగవంతం చేస్తాను

**- అనిల్ పటేల్**

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని రాజంపేట సర్పంచ్ అభ్యర్థి అనిల్ పటేల్ మెత్తల కోరారు. సర్పంచ్ ఉంగరం గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభివృద్ధిలో రాజంపేటను ముందంజలో నిలబెట్టేందుకు అన్ని వర్గాల ప్రజల సహకారం అవసరమని రాజంపేట ప్రజల మద్దతుతో ఎన్నికల్లో విజయం సాధించి గ్రామ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని తెలిపారు.

## హమాలీ హత్య కేసులో గుడ్డు కుమార్ రిమాండ్

**సూర్య మాక్లూర్**

ఆలూరు మండలం గుత్ప గ్రామంలో హామలీల మధ్య గొడవ జరిగిన ఘటనలో గుడ్డు కుమార్ అనే వ్యక్తి చేతిలో హత్యకు గురైన సంతోష్ కుమార్ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మరణించగా గుడ్డు కుమార్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాజశేఖర్, మొగులయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శారీరకంగా వికలాంగులైన మానసికంగా సకలాంగులతో సమానమే

## -ఎంపీడీవో తాహెరా బేగం, ఎంఈఓ లింగాపురం రాజులు

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మండల కేంద్రం లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ను పురస్కరించుకొని భవిత సెంటర్లో బుధవారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఘనంగా క్రీడలునిర్వహించారు,ఇట్టి క్రీడల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో తహేరా బేగం, మండల విద్యాధికారి లింగాపురం రాజులు పాల్గొనీ క్రీడలను ప్రారంభించారు అనంతరం, విద్యాధికారి లింగాపురం రాజులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అందుతున్న సేవలు గురించి వివరించారు సమావేశంలో మండల విద్యాధికారి రాజులు సమగ్ర శిక్ష ద్వారా అందుతున్న సేవలు గురించి,విజయవంతమైన దివ్యాంగుల గురించి, (సి డబ్లుఎస్ ఎన్ (ప్రత్యేక అవసరాలు గల పిల్లలు )సంక్షేమ పథకాలు, ఉపకరణాల పంపిణీ, వివిధ రకాల వైకల్యాల గూర్చి వివరించారు జీవితాల్లో ఒడి దుడుకులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి వికలాంగులకు కుటుంబ మద్దతు వారి సహకారం ఖచ్చితంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు అనంతరం ఎంపీడీవో తహెరా బేగం మాట్లాడుతూ వికలాంగుల్లో మనోధైర్యాన్ని పెంచేందుకు అంతర్జాతీయ వికాలాంగుల దినోత్సవం సందర్భంగా సామాజిక ఆర్థిక సంస్కృతిక జీవితంలోని ప్రతి అంశంలో వికలాంగుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ప్రపంచ వికలాంగుల దినోత్సవం అని అన్నారు సామాజిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి వైకల్యాన్ని కలుపుకొని ఉన్న సమాజాన్ని పెంపొందించడమే దీని ఉద్దేశం అని అన్నారు శారీరకంగా వికలాంగులైన మానసికంగా సకలాంగులతో సమానమే అని అన్నారు వైకల్యం ఉన్న వ్యక్తులపై సమాజం బాధ్యతగా మెలగాలన్న ఐక్యరాజ్యసమితి సూచనలతో ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న వికలాంగులతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని అన్నారు వికలాంగులు కుంగుబాటుకు, వెనకబాటుకు గురికాకుండా వారిలో మనోస్థైర్యాన్ని పెంచి వారికి సమాజంలో సముచిత స్థానాన్ని ఏర్పాటు చేసేలా కార్యక్రమాలను రూపొందించాలని తెలిపారు క్రీడల్లో గెలుపొందిన. విజేతలకు తల్లిదండ్రుల సమక్షంలో ఎంపీడీవో తహెరా బేగం చేతుల మీదుగా పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ అరుణ్ , ఐ ఈ ర్ పి. ధ్యాగలి వెంకటేశం , సీజీ.వి పద్మ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి

### -డీఈఓ శారద

**సూర్య, సెంటినరీ కాలనీ**



పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి పెద్దపల్లి జిల్లా విద్యాధి కారి జి.శారద అన్నారు. శ్రీ సీతారామా సేవా సదన్-మంథని వారి ఆర్థిక సహాయంతో బేగంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల నందు సైన్స్ అండ్ మాథ్స్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యాధికారి జి.శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ప్రపంచం అంతా ఒక కుగ్రామంగా తయారయిందని, ఎక్కడ ఎం జరిగినా క్షణాల్లో భూమిపై ఉన్న ప్రతి చోటుకు తెలిసిపోతుందన్నారు. ఇదంతా కేవలం సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి జరగడం వలననే అన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే శాస్త్రీయ వైఖరిని కలిగి ఉండాలని, పాఠ్యశాల్లోని విషయాలన్నీ, ప్రయోగ పూర్వకంగా చేస్తూ అభ్యసన చేస్తే చాలా కాలం పాటు గుర్తుండే అవకాశం ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు కూడా ప్రయోగాలు చేసి చూపిస్తూ బోధించాలని అన్నారు. శ్రీ సీతా రామా సేవా సదన్ వారికి జిల్లా విద్యా శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ పీఎం షైక్, ఎంఈఓ కొమురయ్య, ఏఏపిసి చైర్ పర్సన్ చంద్రకళ, సేవా సదన్ అధ్యక్షుడు హరిబాబు, ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల గణపతి, కోశాధికారి అంబరీష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మంథని కి చెందిన సామాజిక రఘోత్తం రెడ్డి, హెడ్ మాస్టర్ శైలజ, ఉపాధ్యాయులు రాంకిషన్ రావు, పద్మజ, గీతారాణి, స్వరూప, మంగ, శ్రీదేవి, పీఈటి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి

### - ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



అరుణ్ రెడ్డి అన్నపూర్ణ, దంపతులు బుధవారం హైదరాబాదులోని కొంపల్లి కట్ట మైసమ్మ గుడిలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో నాగిరెడ్డి పేట మాజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషం గా ఉందని పేర్కొన్నారు. ప్రజలకు అయ్యప్ప స్వామి కృపా కటాక్షా లు తప్పకుండా ఉండాలని, స్వామివారి చల్లని చూపు రాష్ట్ర ప్రజలపై ఉండా లని ఆయన కోరారు.

## బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




బాల్య వివాహాల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని బుధ వారం రోజున స్థానిక హరిజన వాడ పాఠశాల యందు నిర్వహిం చడం జరిగింది.మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే స్కూల్ హరిజనవాడ కామారెడ్డి నందు బాల్య వివాహ్ ముక్త్ భారత్ లో భాగంగా బాల్య వివాహాలు నివారణ చట్టం - 2006 పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ICDS ప్రాజెక్టు శ్రీలత కామారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది దత్తు, వీణా, సవిత, పాల్గొని విద్యార్థులకు బాల్య వివాహాల చట్టపరమైన అంశాలు, ప్రమాదాలు మరియు నివారణ చర్యల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులందరిచేత బాల్య వివాహాల నివారణ కు చెప్పే ప్రతిజ్ఞ చేయించారు.అధికారులు మాట్లాడుతూకామారెడ్డి జిల్లాలో ఇప్పటికీ కొన్ని చోట్ల జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి పౌరుడు ముందుకురావాలని, చిన్నారుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉచిత టోల్ ఫ్రీ నంబర్లు - 1098, 100, 112 కు వెంటనే సమాచారం అందించాలని పౌరులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా నివారణ విభాగం పోలీస్ రాజేందర్, సైబర్ క్రైమ్ ప్రవీణ్ పాఠశాల ప్రిన్సిపాల్ మాధురి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మందకోడిగా ప్రారంభమైన నామినేషన్ల పర్వం

**సూర్య, హుజురాబాద్**



స్థానిక సంస్థల ఎన్నికల మూడో విడత నామినేషన్లు హుజురాబాద్ డివిజన్ లో బుధవారం మందకో డిగా ప్రారంభమయ్యాయి. హుజు రాబాద్ డివిజన్ లో హుజురాబాద్ మండలంలో 20 గ్రామాలు ఉండగా 6 క్లస్టర్ గా విభజించారు. 6 క్లస్టర్లలో మొదటి రోజు సర్పంచ్ పదవి కోసం 26 నామినేషన్లు 196 వార్డులకు గాను 73 నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల సహాయ అధికారి తూర్పాటి సునీత తెలిపారు. కాగా సైదాపూర్ మండలంలో 27 గ్రామాలలో సర్పంచ్ పదవి కోసం 27 నామినేషన్లు, 238 వార్డులకు గాను 48 నామినేషన్లు దాఖల య్యాయి. వీణవంక మండలంలో 26 గ్రామాలు ఉండగా సర్పంచ్ పదవి కోసం 25 నామినేషన్లు, వార్డు సభ్యులకు 44 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇల్లందకుంట మండలంలో 18 గ్రామాలు ఉండగా సర్పంచ్ పదవి కోసం 22 నామినేషన్లు, వార్డు సభ్యుల కోసం 22 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల దాఖలు మొదటి రోజు కావడంతో అభ్యర్థులు నామినేషన్ వేయడానికి కొంత వెనుక... ముందు... ఆలోచిస్తున్నారు. రెండో రోజు గురువారం కన్నా మూడో రోజు శుక్రవారం మంచి రోజు కావడంతో ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

## కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలంలోని సర్పంచ్ పదవికి ఆశావాహులంతా ఈరోజు నామినేషన్లను వేశారు. వేల్పూర్ మండలంలోని మొత్తం 18 గ్రామాలలో 13 మంది సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారు. కొన్ని గ్రామాలలో సర్పంచ్ పదవికి నామినేషన్లు వేయలేదు. వార్డు సభ్యులు మండలంలోని మొత్తం 180 ఉండగా 37 నామినేషన్లు మొదటి రోజు వేసినట్లు అధికా రులు తెలిపారు. నామినేషన్లకు ఇంకా రెండు రోజులుగా ఉండటంతో సర్పంచ్ పదవికి ఏ గ్రామంలో ఎందరు పోటీ చేస్తారనేది అందరూ ఆస క్తిగా ఎదురు చూస్తున్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టు కోవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అభ్యర్థులు హెూటరూ ఆశీర్వా దం కోసం గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి తమకు ఓటు వేయాలని ప్రసన్నం చేసుకుంటున్నారు. ప్రస్తుతానికి గ్రామాల్లోని సర్పంచ్ పదవికి ఇద్దరు చొప్పున నామినేషన్లను వేశారు. గ్రామాల్లోని ఎన్నికల కోలాహలం కొనసా గుతుంది. విశ్వసనీయ సమాచారం మేరకు కొన్ని గ్రామాలలో వేలంపాట నిర్వహించినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని పేరుగాంచిన ఒక గ్రామంలోని 25 లక్షల రూపాయలకు వేలంపాట జరిగినట్టుగా అలాగే కొత్తగా మండలంలో చేరిన ఒక గ్రామంలో 22 లక్షలకు వేలంపాట నిర్వహించినట్లుగా విశ్వసినీయ సమాచారం. అయితే వేలం పాటను నిర్వహించలేదని ఆయా గ్రామాల ప్రజలు తెలియజేస్తు న్నారు. వేలంపాట ను నిర్వహించినప్పటికీ వేలంపాటలో సర్పంచ్ పదవిని దక్కించుకున్న అభ్యర్థికి అదే గ్రామంలోని ఒక వ్యక్తిని పోటీల్లో ఉంచి ఎన్నికల సమయాన ఓట్లు మొత్తం వేలం పాటలో దక్కించుకున్న వ్యక్తికి వేసే విధంగా నిర్ణయం చేసుకున్నట్లుగా సమాచారం. ఎక్కడ కూడా నామినేషన్ల కోసం ప్రయత్నాలు సాగిస్తున్న వ్యక్తులను అడ్డు చెప్పకుండా నామినేషన్ వేయించి ఉపసంహరణ సమయంలో నామినేషన్ రద్దు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం.

## ప్రతీ ఒక్కరు నాకు ఒక్క రూపాయి ఇవ్వండి ఓటు వేయండి

### -సర్పంచ్ అభ్యర్థి కళ్లెం భోజన్న

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల్ చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ గా కళ్లెం భోజన్న నామినేషన్ వేసే ముందు స్థానిక చిట్టపూర్ గ్రామం లోని డి ఆర్ అంబెడ్కర్ విగ్రహం కు పూల దండ వేసి అంబెడ్కర్ పాదాభివం దనం చేసి ఆ తర్వాత డిఆర్ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇత్వర్ పేట్ లింగన్న కళ్లెం భోజన్న కు 1000 రూపాయలు నామినేష వేయడానికి ఇచ్చాడు.అనంతరం భోజన్న నామినేషన్ వేయడం జరిగింది భోజన్న మాట్లాడుతూ నాదగ్గర నామినేషన్ కు కూడా డబ్బులు లేవు కాబట్టి గ్రామం లో నాకు ప్రతీ ఒక్కరూ ఒక్క రూపాయి ఇచ్చి నాకు ఓట్లు వేసి నన్ను గెలిపించాలి అని భోజన్న కోరారు.. అంతే కాకుండా నాకు ఏ రాజకీయ పార్టీ ల మద్దతు అవసరం లేదు.. సర్పంచ్ పదవి రాజకీయ పార్టీ లు నిర్ణయం చేస్తే గెలిచేది కాదు.కనుక సర్పంచ్ పదవి స్వాత్రంత్రం కాబట్టి ప్రజలు ఓట్లు వేసి గెలిపిచ్చుకొని నాతో పని చేయించుకోవాలి అని భోజన్న కోరారు.

## హిందువులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

### -బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి

**సూర్య రామడుగు**



హిందూ దేవాలయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి నగర పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో వివేకా నంద జంక్షన్ రోడ్డుపై సీఎంపై వ్యతిరేక నినాదాలు ఇస్తూ హిందువులకు ఆరాధ్య దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి హిందు వులకు క్షమాపణ చెప్పివెంటనే రాజీనామా చేయాలని ధర్నా చేశారు,ఈ సందర్భంగా జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనార్టీలకు తొత్తులుగా మారి హిందువులను, హిందూ దేవతలను అవమానించడం హిందూ సమాజం చూస్తుందని తగిన విధంగా రాబోయే కాలంలో హిందువులు బుద్ధి చెబుతారని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి,ఎన్నం ప్రకాష్, వాసు, రాగి సత్యనారాయణ, రెంటాల కేశవరెడ్డి, ఈరెడ్డి తిరుయుమల్ రెడ్డి, రవికుమార్, పర్వతం మల్లేశం, కొంగల రాజిరెడ్డి, సోమశేఖర్, దయ్యాల మల్లేశం, రామచంద్రారెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.